ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 34 ] [ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4
Total No. of Questions : 34 ] [ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 02-L (OS)**
**Code No. : 02-L (OS)**

**ಶಿಕ್ಷಣ – I**
**EDUCATION – I**

# ಶಿಕ್ಷಣದ ಪರಿಕಲ್ಪನಾತ್ಮಕ ಆಧಾರಗಳು
# CONCEPTUAL BASIS OF EDUCATION

(ತೆಲುಗು ಭಾಷಾಂತರ)
(Telugu Versions)

**(ಹಳೆ ಪಠ್ಯವಸ್ತು)**
**(Old Syllabus)**

ದಿನಾಂಕ : 05. 06. 2017 ]
Date : 05. 06. 2017 ]

ಸಮಯ : ಬೆಳಿಗ್ಗೆ 10.00 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1.00 ರವರೆಗೆ ] [ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100
Time : 10.00 A.M. to 1.00 P.M. ] [ Max. Marks : 100

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*
*Register Number of the Candidate*

**భాగము - A**

I. ఈ కిందివాటిలో ఏవేని నాలుగు ప్రశ్నలకు జవాబులు రాయండి. ప్రతి జవాబు 3 పుటలకు మించరాదు. ప్రతి ప్రశ్నకు గల ఉపప్రశ్నలు (a) మరియు (b) లకు తప్పకుండా జవాబు రాయాలి. ప్రతి ప్రశ్నకు పది మార్కులు : 4 × 10 = 40

1. a) విద్య, విషయాంశం మరియు బోధనా పద్ధతులపై సామాజికశాస్త్రంయొక్క ప్రభావాన్ని వివరించండి.

   b) ఒక వ్యక్తియొక్క సామాజీకరణ ప్రక్రియపు రెండు పద్దతులను వివరించండి.

   6 + 4

2. a) సంస్కృతియొక్క రక్షణ మరియు అభివృద్ధిలో విద్యయొక్క పాత్రను విశ్లేషించండి.

   b) పాఠశాలలో బోధించడంద్వారా మాత్రమే కాకుండా పాఠ్యేతర కృత్యాల ద్వారా సమాజంలో వర్గసామరస్యాన్ని సాధించడానికి మీరు పాఠశాల మరియు కళాశాలల్లో ఎలా శ్రమించగలరు ? 6 + 4

3. a) విలువలను రూపొందించుటలో మాధ్యమాలు మరియు కుటుంబంయొక్క ప్రభావాన్ని క్లుప్తంగా వివరించండి.

b) లింగ సూక్ష్మత సమస్యను సాధించుటకు విద్యా క్షేత్రంలో తీసుకున్న ఏవేని ఎనిమిది చర్యలను రాయండి. 6 + 4

4. a) శిశువుయొక్క సర్వతోముఖాభివృద్ధికై పాఠశాలలో చేపట్టదగు ఏవేని ఆరు చర్యల గురించి రాయండి.

b) ఉత్తమ ఇరుగు-పొరుగు ఎలావుండాలి ? అది పిల్లలపై ఎలా ప్రభావం చూపుతుంది ? 6 + 4

5. a) ఎటువంటి కృత్యాలద్వారా సమాజం పాఠశాలలకు సహాయం అందించును ? వివరించండి.

b) సమవయస్కులు అనగా ఎవరు ? అటువంటి ఏవేని మూడు గుంపుల ఒక లక్షణాన్ని తెల్పండి. 6 + 4

6. a) నైతిక విద్యయొక్క ఏవేని రెండు తంత్రాలను వివరించండి.

b) మీరు 'పరిసర అవగాహన' మరియు 'వినియోగదారుతనం'లను సమాజంయొక్క అత్యవసర విలువలు అని ఎందుగు పరిగణిస్తారు ? వివరించండి. 6 + 4

7. a) విద్యా క్షేత్రానికి సంబంధించి, కేంద్ర ప్రభుత్వం (భారత ప్రభుత్వం) యొక్క కార్యాలు ఏమిటి ?

b) భారతదేశ రాజ్యాంగంలోగల సాధారణ విలువలు ఏవి ? ఏవేని రెండింటిని క్లుప్తంగా వివరించండి. 6 + 4

## భాగము - B

II. ఈ కిందివాటిలో ఏవెనా ఏడు ప్రశ్నలకు జవాబులు రాయండి. ప్రతి జవాబు ఒక పుటకన్నా మించరాదు. ప్రతి ప్రశ్నకు ఐదు మార్కులు : 7 × 5 = 35

8. హంటర్స్ కమిషనుయొక్క సిఫారసులేమిటి ?

9. విద్యయొక్క నిశ్చిత గమ్యాలలో తత్వశాస్త్రంయొక్క పాత్రను విశ్లేషించండి.

10. విద్యయొక్క స్వభావము లేదా లక్షణాలు మరియు కార్యాల గురించి టిప్పణి రాయండి.

11. నియత మరియు అనియత విధానపు విద్యల నడుమ తేడాలు మరియు పోలికలు తెల్పండి.

12. విద్య తత్వశాస్త్రంయొక్క లక్షణాలు మరియు కార్యాలను గురించి క్లుప్తంగా రాయండి.

13. విజ్ఞానము మరియు గణితంయొక్క నియమాలను రాయండి.

14. మన విద్యా వ్యవస్థపై సమూహ మాధ్యమంయొక్క ధనాత్మక మరియు ఋణాత్మక ప్రభావాలను రాయండి.

15. విద్యా ఉద్దేశాలుగల ఏవేని ఐదు యువ సంఘాల గురించి సంక్షిప్తంగా రాయండి.

16. ఫ్రోబెల్‌గారిచే స్థాపింపబడిన 'కిండర్ గార్డెన్'యొక్క రూపురేఖలను రాయండి.

17. 'జాతీయ సమైక్యతా సంఘం 1961'యొక్క ఏవేని నాలుగు ప్రముఖ సిఫారసులను తెల్పండి. వాటిలో ఒకదానిని గూర్చి వివరించండి.

## భాగము - C

III. ఈ కిందివాటిలో ఏవేనా ఐదు ప్రశ్నలకు జవాబులు రాయండి. ప్రతి ప్రశ్నకు మూడు మార్కులు : 5 × 3 = 15

18. వేదాకాలంనాటి విద్యయొక్క గమ్యాలను / లక్ష్యాలను తెల్పండి.

19. తత్వశాస్త్రంయొక్క మూడు ఆధారాలు / పరిమాణముల అర్థాన్ని తెల్పండి.

20. సామాజికశాస్త్రం దృష్టిలో పాఠశాల పఠనాంశంయొక్క ఏవేని ఆరు లక్షణాలను తెల్పండి.

21. 'ప్రణాళికా పద్ధతి' మరియు కార్యాగారము ( Workshop ) ల గురించి క్లుప్తంగా రాయండి.

22. ఉపాధ్యాయ విద్యలో 'విలువల విద్య' ( Value education ) యొక్క ప్రాముఖ్యతను తెల్పండి.

23. మనోశాస్త్రజ్ఞుల ప్రకారం మనఃపరివర్తన (ప్రవర్తనా మార్పు)యొక్క మూడు దశలు ఏవి ?

24. శారీరిక మరియు బౌద్ధిక అభివృద్ధిలో కుటుంబంయొక్క విద్యాకార్యాలను రాయండి.

## భాగము - D

IV. ఈ కింది ప్రశ్నలన్నింటిని ఒకటి రెండు వాక్యాలతో జవాబు రాయండి. ప్రతి ప్రశ్నకు ఒక్క మార్కు : 10 × 1 = 10

25. 'ఎజుకేరె' ( Educare ) మరియు 'ఎజుసెరె' ( Educere ) లయొక్క అర్థం రాయండి.

26. గిడ్డింగ్స్‌గారి ప్రకారం సామాజికశాస్త్రంయొక్క అర్థం ఏమిటి ?

27. 'స్వేచ్ఛా క్రమశిక్షణ' ( Free discipline ) అనగానేమి ?

28. 1992 లో కేంద్ర సంఘంచే గుర్తించబడిన జాతీయ విలువలు ఏవేని రెండింటిని పేర్కొనండి.

29. 'కేంద్ర వినియోగదారుల సంక్షేమ సమితి' ఎప్పుడు స్థాపించబడింది.

30. 'సేవాదళ్' సంస్థాపకులెవరు ?

31. "పిల్లల్లారా రండి, నేను మీ పళ్ళు నోరు మరియు గోళ్ళు కడుగుతాను" అని ఉపాధ్యాయుడు అనాలి, అని తెల్పిన విద్యావేత్త ఎవరు ?

32. 'దండం దశగుణం భవేత్' - ఈ వాదము ఏవిధమైన క్రమశిక్షణావాదులకు సంబంధించింది ?

33. "లౌకికవాద దేశం వ్యక్తికి మరియు సమాజానికి మత స్వాతంత్ర్యమునిచ్చింది." అని అనిన, వ్యక్తి ఎవరు ?

34. 'ద్విభాషా సూత్రం' ప్రకారంగా ఏ రెండు భాషలను నేర్పాలి ?